

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## లింగ నిర్ధారణ చేస్తే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ఆనంద్ హెచ్చరిక



**నెల్లూరు అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్త** స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరు వారి ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిసిఎన్‌డిటి చట్టం నిబంధనల మేరకు స్కానింగ్ కేంద్రాలను నిర్వహించుకోవాలని, చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, ఎకో స్కానింగ్ నిర్వాహకులు పిసిపిఎన్‌డిటి చట్టం క్రింద ముందుగానే రిజిష్టరు చేసుకోవాలని సూచించారు. పరీక్షలు నిర్వహించిన ప్రతి గర్భిణీ వివరములను ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ (తనిఖీలు) ముమ్మరంగా తనిఖీలు చేయుటకు పదిమంది అధికారులను నియమించినట్లు చెప్పారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కమిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో డిఎంఅండ్ హెచ్‌వో పెంచలయ్య, మహిళా పోలీసు డిఎస్‌పి కెసిహెచ్ రామారావు, ఎన్‌జివో కవితారెడ్డి, డిఐఒ డాక్టర్ ఉమామహేశ్వరి, డెమో కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు



**మర్రిపాడు, నవంబర్28ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం సింగనపల్లి అటవీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు గురువారం 10ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఎప్పటి లాగే సింగనపల్లి అటవీప్రాంతంలో అటవీశాఖ అధికారులు కుంబీంగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న పది ఎర్రచందనం దుంగలను తెల్లవారుజామున 4గంటలకు డిఆర్‌ఓ నాగయ్య, ఎఫ్‌బిఒ శివకుమారి బేస్‌క్యాంప్ సిబ్బందితో కలిసి ఎ ర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న దుంగలను ఆత్మకూరు రేంజ్ అధికారికి సమాచారం తెలిపారు. ఎర్రదొంగలు సింగనపల్లి అటవీప్రాంతంలో ఎర్రచందనం దుంగలను నిల్వ ఉంచడంతో ఫారెస్ట్ అధికారులు తమ సిబ్బందితో కలిసి సింగనపల్లి అటవీప్రాంతాన్ని జల్లెడ పట్టారు. స్థాఈనం చేసుకన్న 10ఎర్రచందనం దుంగలను అటవీశాఖ అధికారులు ఆత్మకూరు అటవీ శాఖ కార్యాలయానికి తరలించి భద్రపరిచారు.

## అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే



**నెల్లూరు అర్బన్, నవంబర్ 28, ప్రభాత వార్త** భారతదేశ సామాజిక ఉద్యమ చరిత్రలో మహాత్మా జ్యోతిరావు పూలే స్థానం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనకు, బాలికా విద్య కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ కూడా పూలే అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, కలెక్టరేట్ ఎవో విజయకుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పూలేకు ఘన నివాళులు** స్థానిక బాలాజీనగర్ కూడలి సమీపంలోని పూలే విగ్రహానికి పలువురు బీసీ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దఎత్తున నేతలు పాల్గొని పూలేకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి ప్రసూన, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె సుధాకర్, సూపరింటెండెంట్ బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపాస్ లేకుండా నిత్యావసర సరుకులు పంపిణీచేస్తే కఠినచర్యలు

### కావలి ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీచేసిన వేమిరెడ్డి



**కావలి, నవంబర్28 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి గురువారం కావలి ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బందిని తీవ్రస్థాయిలో మందలించారు. తప్పుచేస్తే క్షమించేదిలేదని హెచ్చరికలుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈపాస్ లేకుండా నిత్యావసర సరుకులు పంపిణీచేస్తే కఠినచర్యలు తప్పవని సిబ్బందిని తీవ్రస్థాయిలో మందలించి హెచ్చరికలు చేశారు. ప్రతిరేషన్ డీలర్‌కు ఖచ్చితమైన వేమెంట్ ఇవ్వాలని తెలిపారు. కావలి ఎంఎల్ఎస్ పాయింట్‌నుంచి 146 రేషన్‌డీలర్లకు నిత్యావసర సరుకులు పంపిణీచేయడం జరుగుతుందన్నారు. వాటిలో 121 రేషన్‌డీలర్లకు ఈ సరుకును పంపిణీచేశారన్నారు. 39మంది రేషన్‌డీలర్లకు ఈపాస్ వేలిముద్రలేకుండా నిత్యావసర సరుకులు పంపిణీచేయడంపై ఆయన మండిపడ్డారు. ఎంఎల్ఎస్‌పాయింట్ డి.టిని పిలిచి వివరాలడిగారు. ఆయన దగ్గరనుంచి ఎటువంటి సమాధానం లేకపోవడంతో ఒకరోజు సమయమిస్తున్నా... అన్ని సక్రమంగా పూర్తిచేయాలని డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి హెచ్చరికలు చేశారు.

## "పూలే" వర్ధంతి వేడుకలను నిర్వహించిన బీసీ ఐక్యతాభవన్

### మెగా రక్తదాన శిబిరం



**కావలి, నవంబర్28 ప్రభాతవార్త** కావలి బీసీ ఐక్యతాభవన్ ఆధ్వర్యంలో గురువారం పూలే వర్ధంతివేడుకలు ఘనంగా జరిగాయి. కావలిపట్టణంలోని ఏరియా వైద్యశాలలో మెగారక్తదాన శిబిరాన్ని బీసీ ఐక్యతాభవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్‌రావు, గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు, ప్రధానకార్యదర్శి చిన్ని వరప్రసాదరావులు ప్రారంభించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. కావలి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోఉన్న జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్, జనసేనపార్టీ కావలినియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, ఏరియా వైధ్యశాల సూపరిండెంట్ పద్మావతి, బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయరాణి, వైద్యశాల అభివృద్ధికమిటీ డైరక్టర్లు చవల రామకృష్ణ, పొబ్బాసాయివిఠల్, రూరల్ ఎస్ఐ బాజీబాబు, జనసేన జిల్లాకార్యదర్శి వెంకటసుబ్బయ్య, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, స్వచ్ఛందసంస్థల గౌరవాధ్యక్షులు ఖాదర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,నవంబర్28ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 2980 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.798 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 150, ఎన్‌ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 1800, కండలేరు వరద కాలువకు6000 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.457 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## బాల్య వివాహాల రహిత జిల్లాగా చేద్దాం : జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్




**నెల్లూరు అర్బన్, నవంబర్ 28, ప్రభాత వార్త** జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయిలో వరకు కిశోరి వికాసం 2.0 స్థాయిలో శిక్షకుల శిక్షణా కార్యక్రమం ద్వార అవగాహన పెంచుకొని పకడ్బందీగా చట్టాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఒ .ఆనంద్ అన్నారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా కిషోరి వికాసం2.0 కిషోరి బాలికా స్వేచ్ఛా సంపూర్ణ సాధికారిత కోసం సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధించిత అధికారులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒ .ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా అభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ అధికారులు కిషోరి వికాసం శిక్షకుల శిక్షణా కార్యక్రమం ద్వారా జిల్లాస్థాయి శిక్షణ అందించడానికి నియమించిన టీమ్ సభ్యులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకొని పూర్తిస్థాయిలో అవగాహన కలిగి తద్వారా మండల , గ్రామస్థాయి సభ్యులకు శిక్షణ ఇచ్చి కిషోర్ వికాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల సంరక్షణపై ప్రత్యేక శ్రద్దచూపడంతోపాటు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు వాటినుండి బాలికలు ఎదుర్కొనే మార్గాలు గురించి అవగాహన కల్పిస్తారని, బాల్యవివాహాలనివారణ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని బాల్య వివాహాలు జరగడం వలన ఆడపిల్లలు భవిష్యత్ లో ఎదుర్కొనే సమస్యలు గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు, పాఠశాల ఉపాధ్యాయులు బాల్యవివాహాల జరిగే సమాచారాన్ని సంబంధిత అధికారులకు, టోల్ ఫ్రీ నెం. 1098కు చేరవేయాలని చెప్పారు. బాల్యవివాహాల చట్టం ప్రకారం 18 సంవత్సరాలలోపు వారికి బాల్య వివాహాలు నిషేధమని అన్నారు. బాలికలకు విద్యా, న్యూట్రిషన్, ఐరన్ లోపం, ఆరోగ్యం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, యోగా, ఫిట్ నెస్ తదితర అంశాలపై శిక్షణలో ఉన్న ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి హేనసుజున్ జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్, డిఎంహెచ్ఓ పెంచలయ్య ఉమెన్స్ పోలీసు స్టేషన్ డిఎస్‌పి సిహెచ్. రామారావు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు ఆశీస్సులతో అభివృద్ధిపథం వైపు పరుగులు తీస్తున్న కావలి

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి



**కావలి, నవంబర్28 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధిపథంలో నడుస్తుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం కావలి ముసునూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. కావలి మాజీఎమ్మెల్యే అభివృద్ధిప్రదాత మాగుంట పార్వతమ్మపేరు కావలి ట్రంకురోడ్డుకు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే, కావలి మందాటిచెరువును అధునాతన వసతులతో ట్యాంక్‌బండ్‌గా తీర్చి దిద్దుతానన్నారు. గతంలో నిలిచిపోయిన పనులన్నీ పూర్తిచేస్తామన్నారు. కావలి నియోజకవర్గంలో చెరువులు జలకళను సంతరించుకున్నాయన్నారు. నియోజకవర్గంలో రైతులు వరినారుమళ్లువేసుకుంటూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో అనారోగ్యబాధితులకు నిధులు మంజూరుచేసి ఆదుకుంటున్న చంద్రబాబుకు ఎమ్మెల్యే దగుమాటి ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. వివిధ మండలాల్లో సిమెంటురోడ్డు పనులకు నూతనంగా 7కోట్లు మంజూరుచేయడం జరిగిందన్నారు. ప్రతిగ్రామంలో పెద్దఎత్తున సిమెంటురోడ్డు వేస్తున్నామన్నారు. కావలి ట్రంకురోడ్డుకు పార్వతమ్మ పేరుతో గెజిట్ విడుదలకానుందన్నారు. కావలికి ఒక బైపాస్ అవసరమని నివేదికలో ముఖ్యమంత్రికి అందచేయడం జరిగిందన్నారు. త్వరలో కేంద్రమంత్రి గడ్కరికి దానిని పంపుతానని చంద్రబాబు చెప్పడం జరిగిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యకారణంగా ఎన్నో అభివృద్ధిపనులు కావలినియోజకవర్గంలో నిలిచిపోయాయన్నారు. త్వరలో అన్నింటిని పూర్తిచేస్తాన్నారు. బృందావనం కాలనీనుండి ముసునూరువరకు ఎనిమిదిలైన్లరోడ్డు త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. కావలి మినీస్టేడియం పూర్తిచేయడానికి ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు. ఈ విషయమై క్రీడాశాఖామంత్రి, శాప్‌ఛైర్మన్ ఇటీవల కావలికిరావడంకూడా జరిగిందన్నారు. మందాటిచెరువును ట్యాంక్‌బండ్‌గా మారుస్తానన్నారు. వాకింగ్‌ట్రాక్ ఏర్పాటుచేస్తామన్నారు. చెరువుకు రోడ్డుకు మధ్య ఈట్ స్ట్రీట్‌ను కూడా ఏర్పాటుచేస్తామన్నారు. నిధులుకూడా మంజూరుకావడం జరిగిందన్నారు. చంద్రబాబు ఆశీస్సులతో కావలిని కనకపట్టణం చేస్తానని తెలిపారు. టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వర రావు, కండ్లగుంట మధుబాబునాయుడు, బండి అ మర్‌రెడ్డి, తిరివీధి ప్రసాద్, దేవరకొండ శ్రీను, జనిగర్ల మనోహర్, దావులూరి దేవకుమార్, భీమ వరపు బాలాజీ, ఆది యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మిథాని ఏర్పాటులో ముందడుగు

### కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ఎంపీ వేమిరెడ్డి

### గత నాలుగేళ్లుగా ఎలాంటి పురోగతి లేదని వెల్లడి



**నెల్లూరు రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లా అభివృద్ధిలో కీలకం కానున్న మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిథాని) పరిశ్రమ ఏర్పాటుకు త్వరిగతిన చర్యలు తీసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విన్నవించారు. గురువారం రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన ఎంపీ వేమిరెడ్డి ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం మిథాని పరిశ్రమ ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. రూ.3982 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు అయ్యే ఈ పరిశ్రమ ద్వారా దాదాపు 10 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని మిథాని పరిశ్రమ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం బొడ్డువారిపాలెం గ్రామం వద్ద 110 ఎకరాలు కేటాయిస్తూ 2017లో ఉత్తర్వులు ఇచ్చింది. 2019 అక్టోబర్‌లో మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిథాని)కు కాకుండా మిథాని, నాల్కో జాయింట్ వెంచర్ ఉత్కర్ష అల్యూమినియం ధాతు నిగమ్ లిమిటెడ్‌కు భూ బదిలీ చేయాలని నిర్ణయించారు. దాంతో ఏపీఐఐసీ 2020లో 110 ఎకరాల భూ బదిలీ పూర్తి చేసింది. అనంతరం ఉత్కర్ష అల్యూమినియం ధాతు నిగమ్ లిమిటెడ్ కాంపౌండ్ వాల్‌ను నిర్మించింది. అలాగే కనిగిరి రిజర్వాయర్ నుంచి నీటిని అందించేందుకు నీటిపారుదల శాఖ సుముఖత వ్యక్తం చేసింది. పర్యావరణ అనుమతులు కూడా మంజూరయ్యాయి. కానీ పనులు ముందుకు సాగలేదు. వీటన్నింటినీ కేంద్ర మంత్రి దృష్టికి ఎంపీ వేమిరెడ్డి తీసుకువెళ్లారు. త్వరితగతిన పరిశ్రమ నిర్మాణ పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమకు సంబంధించి చాలా అనుమతులు పూర్తయినా ప్రాజెక్టు పనులు మాత్రం ముందుకు సాగడం లేదని, గత నాలుగేళ్లుగా ఎలాంటి పురోగతి లేదని వివరించారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతిపాదిత పరిశ్రమ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పరిశ్రమ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## అడవిలో మేకల కాపరి దారుణ హత్య



**కలిగిరి (కొండాపురం) నవంబర్ 28, ప్రభాతవార్త** మేకలు మేపుకోవడానికి అడవికి వెళ్లిన వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన కొండాపురం మండలం గానుగపెంట గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని బార్య, పోలీసులు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గానుగపెంటకు చెందినబంకా తిరిపాలు (59)అనేవ్యక్తికి చెందిన మేకలను మేపుకోవడానికి రోజులాగానే బుదవారం మేకల తోలుకొని దగ్గరలోని అడవికి వెళ్లాడు. సాయంత్రమైనా మేకలు కానీ, యజమాని కానీ ఇంటికి తిరిగి రాకపోవడంతో మృతుడు తిరిపాలు బార్య ఆందోళన చెందింది. దీనితో ఇరుగు,పొరుగువారితో చెప్పి,వారిన తీసుకొని అడవిలో కొత దూరం వెతికినా ఫలితం దక్కలేదు. దీనితో అనుమానం వచ్చిన మృతుని బార్య కొండాపురం పోలీసులకు తన బర్త ,మేకలు రాలేదంటూ పిర్యాదు చేసింది. అయితే గురువారం ఉదయం ఓ వ్యక్తి మండలంలోని జంగాలపల్లె నుండి కొన్ని మేకలు తోలుకొని వెళ్తున్నట్లు గానుగ పెంటకు సమాచారం అందజేశారు. అదేక్రమంలో అదేవ్యక్తి కలిగిరి మండలంలోని చిన్న అన్నలూరు పంచాయితీ, అగ్రహారంలో మేకపోతులను అతిత క్కువ దరకు అమ్మకాలు సాగిస్తున్నట్లు చరవాణీ ద్వారా గానుగపెంట వాసులకు , బాదితురాలికి తెలియజేశారు. అగ్రహారం పక్కనేఉన్న తొగురువారిపాళెంలో ఉన్న మృతుని బందువులు మేకలను అమ్మేవిషయం తెలిసి అక్కడకు వెళ్లగామేకలు అమ్మేవ్యక్తి మేకలను వదిలేసి పరారైనట్లు వారు తెలిపారు.దీనితో అనుమానం బలపడి గానుగపెంట అడవిలో గాలించిగా మృతుడు ఓచోట చనిపోయినట్లు గుర్తించారు. అంతేగాక ఎవరో మేకలకోసమే తమబర్త మెడకు వైరుతో లాగి చంపేసినట్లు మృతుని బార్య తెలిపింది. విషయం తెలుసుకున్న కొండాపురం యస్ఐవెంకట్రావు, కలిగిరి సిఐవెంకటరమణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా కావలి డియస్పీ పి.శ్రీదర్‌సంఘటనా స్తలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని వైద్యపరీక్షలనిమిత్తం కావలికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**మేకలకోసమే నాబర్తను చంపారయ్యా!!** మాకుటుంభం అతిపేదకుటుంభమని మేకలు కాసుకొని జీవనం సాగిస్తున్న నా బర్తను మేకలు దొంగిలించే క్రమంలో చంపివేశాని గానుగపెంటకు చెందిన మృతుడు బంకా తిరిపాలు బార్య రాదమ్మ తెలిపింది.తాము ఈమేకల మీదనే జీవనాదారం సాగిస్తున్నామన్నారు. తమకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోయినా మేకలను నమ్మకొని బతుకు జీవనం సాగిస్తున్న సమయంలో ఈదారుణం జరిగిందన్నారు. ఇక తమ కుటుంబానికి దిక్కెవరంటూ పోలీసులముందు కన్నీరు మన్నీరైంది. ఇదిలా ఉంటే రాదమ్మబర్తను హత్యచేసి మేకలను అపహరించిన వ్యక్తిని అతి త్వరలో పట్టుకొంటామని డియస్పీ శ్రీదర్ తెలిపారు. జరిగిన సంఘటన బాదాకరమన్నారు.



## ఎరువుల దుకాణాలను పరిశీలించిన వ్యవసాయాధికారి రాము



**కందుకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త** కందుకూరు టౌన్ పరిధిలోని అన్ని ప్రైవేటు ఎరువులు, షాపులను మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో నెల్లూరు భూసార పరీక్ష సహాయ వ్యవసాయ సంచాలకులు కే.కన్నయ్య కందుకూరు పట్టణంలోని ప్రైవేటు ఎరువుల షాపులను తనిఖీ చేసి ఆధీకృత ఎరువుల తయారీ నుండి లైసెన్సు నందు పొందుపరచని ఫారం ఓ ఎరువులను, ఈ పాస్ మిషన్‌లోని నిల్వలు రిజిష్టర్‌లోని నిల్వలు సరిగ్గా లేకపోవడం వలన 1985 ఎరువుల చట్టం, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి సూచించారు. వారి వెంట నెల్లూరు మండల వ్యవసాయాధికారి నాగమోహన్, కావలి మండల వ్యవసాయాధికారి లలిత ఉన్నారు. ప్రైవేటు డీలర్లు అందరూ షాపుల ముందు డీలర్ షాపు పేరు, లైసెన్స్ నెంబర్, అడ్రస్ బోర్డు చూపించాలని, తప్పనిసరిగా మీ యొక్క లైసెన్సులో ఎరువులను సరఫరా చేసి కంపెనీల ఉత్పత్తులను ఫారం ఓ ద్వారా పొందుపరచుకోవాలని, ఎరువులు ఎంఆర్‌పీ రేట్లకు మాత్రమే విక్రయించాలని, రైతుకు రసీదు ఇవ్వాలని, నోటీసు బోర్డులో అమ్మకపు రేట్లు, నిల్వ చూపించాలని, బిల్ బుక్‌లో రైతు సంతకం, డీలర్లు సంతకం ఉండాలని, పాస్ పుస్తకంలో రైతు విస్తీర్ణం బట్టి, బయోమెట్రిక్ ఆధారంగా వేలిముద్ర వేసుకుని ఎరువులను పంపిణీ చేయాలని తెలియజేశారు. లేనిచో అట్టి వారిపై ఎరువుల చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా నిల్వ ఉన్న ఎరువులు, భౌతికంగా నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు.

## లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**సైదాపురం, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఆధునిక సాగు పద్ధతిలో లాభసాటిగా రైతులు వ్యవసాయాన్ని మార్చుకోవాలని మండల వ్యవసాయాధికారిణి హైమావతి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పాలూరు గ్రామ రైతు సేవ కేంద్రం పరిధిలో గురువారం వ్యవసాయ శాఖలకు సంబంధించిన అనుబంధ శాఖలతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయం, తక్కువ పెట్టుబడితో అధిక లాభా లు, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలపై ఆమె రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ సహాయకులు శ్యామ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## పంటల బీమా పథకంలో చేరాలి

**– జిల్లా కలెక్టర్ ఆనంద్**

**నెల్లూరు అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్త :** జిల్లాలో పంటలను సాగు చేస్తున్న ప్రతి రైతు పంటల బీమా పథకంలో చేరవలసిందిగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో పంటల బీమా పథకం పై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ మొదటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత పథకం ఉద్దేశాల గురించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత భీమా పథకాల్లో గుర్తించిన పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అదేవిధంగా వాతావరణాంశాల ఆధారంగా కలిగే పంట నష్టాన్ని అంచనా వేసి భీమా పరిహారం చెల్లించటం జరుగుతుందన్నారు. తక్కువ ప్రీమియం చెల్లించి ఎక్కువ బీమా పొందే అవకాశం ఉందన్నారు. జిల్లాలో వరి, మినుములు, శనగలు, పెసర, వేరుశనగ తదితర పంటలకు రైతు ప్రీమియం ఎకరాకు వరుసగా రూ.168, రూ. 38, రూ. 56, రూ. 36, రూ. 60 రూపాయలు మాత్రమేనని, ఆయా పంటలు సాగు చేస్తున్న రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకునే రైతుల విషయంలో సంబంధిత బ్యాంకు ప్రీమియం మొత్తాన్ని మినహాయించి బీమా కంపెనీకి చెల్లిస్తారని, పంట రుణాలు తీసుకోని రైతులు తమ సమీప సచివాలయాలు, రైతు సేవ కేంద్రాలు, పోస్ట్ ఆఫీసులు, పి ఎ సి యస్‌లలో ప్రీమియం చెల్లించవచ్చునన్నారు. అలాగే నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ ద్వారా నేరుగా మొబైల్ యాప్ ద్వారా నమోదు కావచ్చునన్నారు. ఇందుకోసం టాటా ఏఐజి ఇన్సూరెన్స్ కంపెనీ ను ఎంపిక చేసినట్లుగా తెలిపారు. రైతులు నమోదు చేసుకునేందుకు వరి పంట కోసం డిసెంబర్ 31 వ తేది, మిగిలిన పంటలకు డిసెంబర్ 15వ తేదీ చివరి తేదీగా నిర్ణయించినందున వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా పంటల బీమా పత్రం కరపత్రాన్ని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖధికారి సుబ్బారెడ్డి, సిపిఓ రాజు, ఇరిగేషన్ ఎస్ ఇ దేశ్ నాయక్, ఇన్సూరెన్స్ కంపెనీ, బ్యాంకు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్‌ఎంఇల సర్వేపై శిక్షణ

**వింజమూరు, నవంబర్28ప్రభాతవార్త:** రాష్ట్రంలో సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలను నవంబర్ 29నుండి ప్రారంభించాలని ఎంపిడిఓ శ్రీని వాసులురెడ్డి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు . గ్రామ సచివాలయ సిబ్బంది ఎంఎస్ఎంఇ సర్వే అండ్ సపోర్ట్ అనే ప్రత్యేక మొబైల్‌యాప్‌ను రూపొందించారన్నారు.ఈ సర్వేలో మండల పరిధిలోని మాన్‌ఫాక్చరింగ్, ట్రేడ్, సర్వీస్‌లకు సంబంధించిన అన్ని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను సమగ్ర సర్వే చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ఎంఎస్ఎంఇ డేటాబేస్‌ను తయారు చేయడం ప్రభుత్వం వివిధ పథకాలు, పాలసీల ద్వారా అందించే ప్రోత్సాహలను చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అందిస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామిక ఉత్సాహవంతులకు నైపుణ్యాభివృద్ధి, రుణసదుపాయాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఇఓఆర్‌డిఓ గోపి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమమద్యం విక్రయాలపై ప్రొహిబిషన్ ఎక్సైజ్ దాడులు
## దాడుల్లో 33మద్యంబాటిళ్లు పట్టివేత

**కావలి, నవంబర్28 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం చెన్నాయపాళెంలో చట్టవిరుద్ధంగా, అక్రమంగా మద్యం విక్రయాలు సాగిస్తున్నవారిపై కావలి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీనివాసులు పోలీసుసిబ్బందితో గురువారం ఆకస్మికదాడులు నిర్వహించారు. రెండుప్రాంతాల్లో దాడులు నిర్వహించి 33 మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. చెన్నాయపాళెంలోని అరగల కృష్ణబాబు వద్ద 15 మద్యంబాటిళ్ళు, అదే గ్రామంలో అరగల కృష్ణయ్య 18 బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కేసులు నమోదుచేశారు. ఈ దాడుల్లో పిఅండ్‌ఈయస్‌ఐ దేవిక, సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలను ఆదుకున్న మహనీయుడు "పూలే"

అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికోసం పాటుపడిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని వైసిపినేతలు కొనియాడారు. కావలి వైసిపి కార్యాలయంలో కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు గురువారం పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. పూలే చిత్రపటానికి పూలమా లలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమ ంలో వైసిపి కావలి మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జిలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించిన గొప్ప మహోన్నతవ్యక్తి జ్యోతిరావుపూలే అన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపినేతలు గంధం ప్రసన్నాంజనేయులు, పండిటి కామరాజు, చెన్ను ప్రసాదరెడ్డి, మాల్యాద్రి, యస్‌వి దయాకర్‌రెడ్డి, మాలి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## బాలిక ఆచూకి చేధించిన పోలీసులు

**ఆత్మకూరు, నవంబర్28ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఓ ప్రవేటు పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థిని అదృశ్యమైన కేసును పోలీసులు చేధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో సిఐ గంగాధర్‌రావ్ మాటాడుతూ బుధవారం పాఠశాల నుండి బాలిక తప్పిపోయిన విషయాన్ని తమకు 7గంటలకు ఫిర్యాదు చేశారన్నారు. వారు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. బాలిక కోసం 8టీమ్‌లను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసా గించామన్నారు. బాలిక కోసం స్థానిక ఎస్‌ఐ షేక్ జిలానీ, ఆత్మకూరు బస్టాండ్, నెల్లూరు రైల్వే స్టేషన్, ఆత్మకూరు బస్టాండ్‌లో తనిఖీ చేశారు. బాలిక గురువారం ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో ఉండగా గుర్తించిన పోలీసులు ఆత్మకూరుకు తరలించారు.హెడ్మాస్టర్ మందలించిందని మనస్థాపానికి గురై పాఠశాల నుండి వెళ్ళిపోయిన విద్యార్థిని ని పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం సిఐ గంగా ధర్‌రావ్ బాలికను ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సిమెంట్ రోడ్లకు శ్రీకారం

**బిట్రగుంట,నవంబర్ 28 ,ప్రభాతవార్త:** బోగోలు పంచాయతీ బేతనీరు పేట లో గురువారం బోగోలు మాజీ ఎంపీటీసీ శంకుస్థాపన చేశారు.బెతనీయ పేటకు 210 మీటర్ల గాను సుమారు 7 లక్షల నలభై వేల రుపాయలతో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోచిపాతల సంజయ్, శ్యాంసుందర్,గుంట గాని రాజా, సుభాని, వినోద్,బంక ఫిలిప్,అనిల్ జయానందం,విజయ్ ఫిలోమాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## సరుకులు పంపిణి సకాలంలో జరిగేలాచూడాలి

**బిట్రగుంట,నవంబర్ 28,ప్రభాతవార్త:** బోగోలు మండలంలో ప్రతినెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు జరగనున్న నిత్యవసర వస్తువులు పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలని ఎండియు ఆపరేటర్లను,రేషన్ డీలర్లను తాసిల్దార్ సురేష్ కుమార్ ఆదేశించారు.మండల తాసిల్దార్ కార్యాలయంలో గురువారం రేషన్ డీలర్లు,ఎండియూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు.ఎండియు ఆపరేటర్లు ప్రతిరోజు 150 నుండి 200 కార్డులు కు నిత్యవసర వస్తువులు అందించాలని సూచించారు.రేషన్ డీలర్లు తప్పనిసరిగా కందిపప్పు,చెక్కెరకు కేటాయింపులు పూర్తిస్థాయిలో వచ్చినందున డీడీలు ఆన్లైన్లో తప్పనిసరిగా చెల్లించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎండియు ఆపరేటర్లు డీలర్లు సమన్వంతో పనిచేసి వినియోగదారులకు సరుకులు అందేలా చూడాలని ఆదేశించారు.సమావేశంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తాసిల్దార్ విజయమ్మ,డిప్యూటీ తహసీల్దార్ భరత్,రేషనడీలర్లు,ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి సభ

**కలువాయి నవంబర్ 28 ప్రభాతవార్త :** భారతదేశ మొట్టమొదటి సామాజిక విద్యా విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతిని అంబేద్కర్ ధర్మపోరాట సమితి కలువాయి మండల శాఖ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏడిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిజమాల ప్రసాద్ మాట్లాడుతు కనీస మానవ హక్కులు లేకుండా జీవిస్తున్న సూద్రులు,అతి శూద్రలకు పాఠశాలలు స్థాపించి,మహిళలు చదువుకుంటే దేశానికి వెలుగవుతారని భావించి తన భార్య సాయిత్రిభాయి పూలేను మొట్టమొదట మహిళా ఉపాధ్యాయురాలుగా బ్రాహ్మణిజానికి సవాలు విసిరిగిన గొప్ప హేతువాది, పునాపట్టణంలో లక్షలాది మంది చేత మహాత్మ అని గౌరవించబడిన ఈ దేశపు నిజమైన ఏకైక మహాత్ముడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎడిపిఎస్ నాయకులు గొల్లపల్లి నరసయ్య, చింతా రవి, దొరబాబు, దర్శి పెంచలయ్య, బొయిల్లబాబు, గొల్లపల్లి నరసింహులు పాల్గొని నివాళులర్పించారు.



## దళిత సర్పంచ్‌ను హేళన చేస్తే ఊరుకోం దళిత సంఘ నేతలు

**విడవలూరు, నవంబర్ 28 ప్రభాతవార్త :** మండలం ముదివర్తి పంచాయితీ కార్యదర్శి పంచాయతీ అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు పెట్టమని అడిగితే సమాధానం చెప్పడం లేదని గ్రామ సర్పంచ్ విడవలూరు నిర్మలమ్మ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ గత 15 రోజుల నుండి పంచాయతీ కార్యదర్శి కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే ఎప్పుడో వారానికి ఒకసారి వస్తు వెళుతుంటాడు కనీసం సర్పంచ్ అని కూడా లెక్కచేయడం లేదని ఈ సమస్యను కోవూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. అనంతరం దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ కార్యదర్శి సర్పంచికి సమాచారంతోపాటు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉండగా దళిత సర్పంచ్ అని హేళన చేయడం కార్యాలయం నుండి బయటకు వెళ్లిపొమ్మనడం ఏమిటని.. ప్రశ్నించారు. పంచాయితీలో సొంత ఖర్చులతో వివిధ రకాల పనులు చేయడం జరిగింది.చేసిన పనులకు బిల్లులు ఏర్పాటు చేయమనడం తప్పు... అందుకు సర్పంచ్ పై దురుసుగా ప్రవర్తించడం,కులం పేరుతో దూషించడం, 50 వేలు ఇస్తే సంతకాలు పెడతామనడం విడ్డూరంగా ఉంది.ఈ సమస్యపై మండల అధికారులు పరిష్కారం చేయకపోతే నెల్లూరు డిపి,కావలి కార్యాలయముకు వెళ్లడం జరుగుతుందన్నారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయంలో దళితులపై చిన్న చూపు చూస్తే ఊరుకోమని దళిత సంఘ నేతలు నినాదాలు చేశారు. అనంతరం ఈ ఓ పి ఆర్ డి మస్తాన్ ఖాన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఏల్లు సాల్మన్ రాజు, బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ బి.శ్రీరామ్, జిల్లా కార్యదర్శి కడెంపాటి అశోక్ కుమార్,ఎం బెట్టి శ్రీనివాసులు, ఎం. రామచంద్రయ్య,మహిళా నాయకురాలు కట్టుమంచి అరుణ,ముసలి నవీన్, పల్లం శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కౌమారుల ఆరోగ్యం - దేశవికాసానికి సౌభాగ్యం

**వింజమూరు, నవంబర్28ప్రభాతవార్త:** కౌమారుల ఆరోగ్యం – దేశ వికాసానికి సౌభాగ్యమని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ ప్రజిత పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో విద్యార్థులతో అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ కౌమార దశలో ఆడపిల్లలకు వచ్చే సమస్యల గురించి వివరించారు. రక్తహీనత, నెలసరి సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించారు. కౌమారులకు ప్రత్యేక క్లినిక్‌ల ద్వారా ఆరోగ్య సేవలందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో చాకలికొండ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, డాక్టర్ మస్తాన్, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదలపై అవగాహన కార్యక్రమం

**చేజర్ల నవంబర్ 28 ప్రభాతవార్త :** చేజర్ల మండలం పాదెరు గ్రామంలో విద్యుత్ ప్రమాదాలపై విజిలెన్స్ ఎస్ఐ పివి సుబ్బారావు గురువారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామంలో ఒక రైతు పొలాల దగ్గర విద్యుత్ షాక్‌తోమృతి చెందిన విషయం తెలిసిందే. దీనికి సంబందించి విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి విద్యుత్‌శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు ప్రజలకు తెలియజేసి గ్రామంలో విద్యుత్ ప్రమాదాల ను నివారించేందుకు స్టిక్కర్లను అంటించారు. విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు దొంగతనాలు అరికట్టేందుకు చర్యలు గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ ఏఇ లికితేష్‌రెడ్డి, లైన్‌మెన్ శేషాద్రి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## చేవూరులో పొలం బడి కార్యక్రమం

**గుడ్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** మండలంలోని చేవూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామంలో మండల వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వ్యవసాయ శాఖ పొలం బడి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో జింక్ వాడే విషయంలో తప్పు చేయవద్దన్నారు. జింక్ మొదటి దుక్కిలోనే వేసుకోవడం మంచిది. దానిని ఎట్టి పరిస్థితుల్లో డీఏపీతో కలిపి వాడకూడదని వదినయడల జింకుపాస్పెయిడ్ ఏర్పడి విష ప్రభావం ఏర్పడుతుంది. ఇది ఎలుకలమందు. కాబట్టి జింక్, డీఏపీ వాడటానికి కనీసం 4 రోజుల వ్యవధి ఉండేలా చూసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ, నాయకులు, వ్యవసాయ సహాయకులు పి.రఘు, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**కందుకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మహాత్మాజ్యోతిరావుపూలే 134వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే సంఘసంస్కర్తగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు కృషి చేసి సమాజంలో అసమానతలపై అంటరానితనంపై, అప్రృశ్యత, కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళా సాధికారిత కోసం పోరాటం చేసి సామాజిక సమానత్వానికి పునాది వేసిన సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, షేక్ రఫీ, మహర్షి శ్రీను, షేక్ రూబీ, కూనం నరేంద్ర, చుండూరి శ్రీనివాసులు, ముచ్చు వేణు, షేక్ సలాం, మోదడుగు వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, పసుపులేటి రమణయ్య, చిత్తారి మల్లిఖార్జున, పువ్వాడి వెంకటేశ్వర్లు, నాదెండ్ల మధు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలే

**బిట్రగుంట,నవంబర్ 28,ప్రభాతవార్త:** వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన ఏకైక మహనీయుడు స్వర్గీయ జ్యోతిరావుపూలే అని మాజీ మండల టిడిపి కన్వీనర్ పిన్ని బోయిన సుధాకర్ యాదవ్ చెప్పారు.మండల కేంద్రమైన బోగులులో గురువారం స్వర్గీయ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దంపతులు వెనుకబడిన వర్గాల వారి కోసం,వారి అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు పాయసం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావుపూలే చేసిన సేవలు చిరస్మరణీయం
## నివాళులర్పించిన టిడిపి నేతలు

**కావలి, నవంబర్28 ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావుపూలే చేసిన సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశంపార్టీ నేతలు తెలిపారు. తెలుగుదేశంపార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు గురువారం కావలిలో పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం కావలి ట్రంకురోడ్డులోని మహాత్మాజ్యోతిరావుపూలే కాంశ్యవిగ్రహానికి టిడిపినేతలు పూలమాలలువేసి నివాళులర్పించారు. పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, టిడిపి నేతలు కండ్లగుంట మధుబాబునాయుడు, నాయుడు రామ్‌ప్రసాద్, అర్షియాబేగం, గుండ్లపల్లి శివాజి, ఏటూరి శివ, షేక్.మస్తాన్, చిలకపాటి శ్రీనివాసులు, షేక్.షానవాజ్, తిరువీధి ప్రసాద్, పల్లపు మోహన్, జనిగర్ల మనోహర్, భీమవరపు బాలాజి, అప్పలకళ్యాణచక్రవర్తి, అబ్దుల్ అన్సర్, బిసి నాయకులు, తెలుగు మహిళలు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

**కోవూరు, నవంబం28 ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో గురువారం ఎఫ్‌ఈసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈ కాలనీ ప్రాంతంలో దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న రోగుల ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వ్యాధులు ఉన్న వారు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. అనంతరం అటువంటి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



## వైభవంగా షిరిడీ సాయినాధునికి పూజలు

**కోవూరు, నవంబం28 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. గురువారం పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యమ్రకంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకి ఘననివాళి



**నెల్లూరు,నవంబరు28 ప్రభాతవార్త–విద్య :** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళిని ప్రకటించారు. ఈ సందర్భంగా నగరంలోని స్థానిక మినిబైపాస్‌లోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలువేసి వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గాంధీజీ కంటే ముందే మహాత్మునిగా జననీరాజనాలను పూలే అందుకోవటం జరిగిందన్నారు. సామాజిక మానవత్వానికి పూలే చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. మహిళల విద్యకు పూలే దంపతులు కృషి భావి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. మహిళల చదువుకోసం పూలే సతీమణి సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో పూణేలో ప్రప్రదమ బాలికల పాఠశాలను స్థాపింటం జరిగిందన్నారు. అందులో చదువుకున్న బాలికను దేశంలో విద్యకు నూతన ఒరవడిని చూపించారన్నారు. అలాగే సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, అంటరానితనం, వితంతు వివాహాలు తదితర అంశాలపై వారు ఇరువురు చేసిక పోరాటాలు దేశం ఉన్నంత వరకు గురు్తు ఉంటాయని కోనియాడారు. సమాజంలో వితంతువులకు మళ్లీ వివాహం జరిపించి వారి కోసం నూతన ఇండ్లను సైతం నిర్మించార్నారు. పూలే సిద్ధాంలే జనసేకు ప్రేరణ అని తెలిపారు. తమ పార్టీలో కులాల సమానత్వం పూలే ఆశయాలకు అత్యంత సమీపంగా ఉంటుందన్నారు. జనసేనాని నడవడిక పూలే అడుగుజాడల్లోనే కొనసాగుతుందని ప్రజలందరూ సుభిక్షంగా ఉండటమే తమ అధినేత లక్ష్యమన్నారు. యువత వారి ఆశయసాధనకు కృషిచేయ్యాలని పులుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, హేమచంద్ర, పేనేటి శ్రీకాంత్, కృష్ణారెడ్డి, మనోజ్, బన్నీ, యాసిన్, షబ్బీర్, ఫిరోజ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందించాలి



**వింజమూరు,నవంబర్28ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలో జాతీయ రహదారి 167జిబి రోడ్డు విస్తరణకు సంబంధించిన 62మంది రైతులకు చెందిన 2.60ఎకరాలకు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం పరిహారం అందించాలని ఆర్‌డిఓను రైతులు కోరారు. ఈసందర్భంగా మాజీ జడ్పీటిసి సభ్యులు తిప్పిరెడ్డి నారపరెడ్డి, పులిచర్ల వెంకటనారాయణరెడ్డి , బిజెపి నాయకులు దేగా మధుయాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ వింజమూరు పట్టణంలో భూమి విలువ అత్యధికంగా ఉందని గతంలో నిర్దేశించిన విలువను ఇవ్వడంతో తాము పూర్తిగా నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుందని ఒకవేళ తమకు మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం ఇవ్వలేనిచో జాతీయరహదారి నిర్మాణాన్ని చెరువులోపల అలైన్‌మెంట్ మార్చుకోవాలని కోరారు. స్పందించిన ఆర్‌డిఓ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం నిర్ణయించి మార్కెట్ విలువ ప్రకారమే రైతులకు నష్టపరిహారం ఇస్తారని దానికి సమ్మతం లేనిచో ప్రస్తుతం ఇస్తున్న నగదును తీసుకొని కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవాలన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జరుగుతున్న అభివృద్ధి పనులకు భూములను ఇచ్చేందుకు రైతులు సహకరించాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందేలా తమవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ హమీద్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అపార్ మరింత వేగవంతం చేయాలి



**కోవూరు, నవంబం28 ప్రభాతవార్త :** కోవూరులోని జెట్టి బలరామిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరితో అపార్‌కు సంబంధించిన పలు విషయాలను చర్చించారు. అపార్‌ను మరింత వేగవంతం చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రధానోపాధ్యాయులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## హౌస్ హోల్డ్ సర్వే మరింత వేగవంతం కావాలి



**కోవూరు, నవంబం28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల్లో ప్రస్తుతం జరుగుతున్న హౌస్ హోల్డ్ సర్వే , డేటా ఎంట్రీలను మరింత వేగవంతం చేయాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో గ్రామ సచివాలయాల ఉద్యోగులు చేపడుతున్న సర్వే కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడమే కాకుండా పారదర్శకంగా దీనిని పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పడుగుపాడు పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబుకు పలు సూచనలు చేశారు.

## చోరీ కేసులో మైనర్ అరెస్టు

**ఉదయగిరి, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఉదయగిరి శివారు ప్రాంతమైన ఇందిరానగర్ కాలనీలో గత రాత్రి నిద్రిస్తున్న నగిలి జయరాజ్ వద్ద నుంచి బంగారు చైన్ ఉంగరం దొంగిలించిన ఓ మైనర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ ఘటనలో అదే ప్రాంతానికి చెందిన మైనర్‌ను అదుపులోకి తీసుకుని దొంగిలించిన బంగారు చైన్ ఉంగరంను స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించినట్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

## నేడు మేలుజాతి లేగ,పెయ్య దూడల ప్రదర్శన

**వరికుంటపాడు, నవంబర్ 28, ప్రభాతవార్త :** మేలు జాతీ లేగ దూడలు,పెయ్య దూడల ప్రదర్శన శుక్రవారం మండలంలోని కనియంపాడు గ్రామంలో జరుగుతుందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్వీ రాఘవేంద్రశర్మ తెలిపారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో ఈ ప్రత్యేక ప్రదర్శన జరుగుతుందని ,కాబట్టి మండలంలోని పాడి రైతులు పాల్గొని తమ లేగదూడలను ప్రదర్శనలో ఉంచాలని కోరారు.పోటీలలో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తామని కాబట్టి మండలంలోని పాడి రైతులు ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్వీ రాఘవేంద్ర శర్మ కోరారు.

## 1వతేదీన జరిగే పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



**కావలిరూరల్, నవంబర్28 ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలో డిసెంబరు 1వతేదీన జరిగే పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని గురువారం కావలి పట్టణంలో పిడియస్‌యు సభ గోడపత్రికను పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.సునీల్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్‌యు) నిర్మాత కామ్రేడ్ జార్జిరెడ్డి ఉస్మానియా క్యాంపస్‌లో ప్రగతిశీల బావుటా ఎగురవేశారని అణగారిన విద్యార్థిలోకాన్ని మేల్కొలిపి విప్లవంవైపు ఆకర్షితులయ్యేలా కృషిచేశారని తెలియచేశారు. ఈ క్రమంలోనే ఉస్మానియా క్యాంపస్‌లో కామ్రేడ్ జార్జిరెడ్డిని దారుణంగా హత్యచేశారని తదనంతర కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ జార్జిరెడ్డి వారసత్వాన్ని అందుకున్నారన్నారు. ఉస్మానియా క్యాంపస్‌కే పరిమితంకాక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రగతిశీల విద్యార్థులను ఏకంచేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తృతపరిచారన్నారు. కందుకూరి కేంద్రంగా అనేక విద్యార్థి ఉద్యమాలు జరిగాయని తెలియచేశారు. పిడియస్‌యు ఏర్పడి యాభైసంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ నెల డిసెంబర్ 1వతేదీన పిడియస్‌యు అర్ధశతాబ్ది ఉత్సవాల సందర్భంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ప్రసాద్, నరేష్, చందు, భాస్కర్, మల్లికార్జున్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే బిజెపి నేతలు

**కావలి, నవంబర్28 ప్రభాతవార్త :** బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం కృషిచేసిన సామాజిక దార్శనికులు మహాత్మాజ్యోతిరావుపూలే అని బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలిపారు. బిజెపి కావలిపట్టణశాఖ ఆధ్వర్యంలో గురువారం కావలి ఆర్టీసీ కూడలిలో ఉన్న జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధికోసం కృషిచేసిన గొప్పసంఘసంస్కర్త, మానవతావాది జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపినేతలు పరుసు వెంకటేశ్వర్లు, వల్లపు తిరుపతయ్య, ప్రముఖ వస్త్రవ్యాపారి, సీనియర్ నాయకులు అమరా వెంకటసుబ్బారావు, మదా కిరణ్‌కుమార్, సుందరశెట్టి సుజి, కోడూరు మురళికృష్ణ, తూమాటి తిరుపతిస్వామి, గుడిపల్లి ప్రసన్నకుమార్, ఇన్నమూరి సుబ్రహ్మణ్యం, షేక్.మస్తాన్, దేవుండ్లరాకేష్, నెల్లూరు సుభాష్, పాదర్తి సుబ్బారావు, మట్టా మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షులు సురేష్‌ను పరామర్శించిన బిజెపి నేతలు



**కావలి, నవంబర్28 ప్రభాతవార్త :** కావలిపట్టణంలోని ఇటీవల ఆత్మహ త్యాయ త్నానికి పాల్పడిన కావలిపట్టణ ఆర్యవై శ్యసంఘం ఉపాధ్యక్షులు నటుకుల సురేష్‌ను బిజెపి నేతలు పరామర్శించారు. గురువారం కావలి 30వవార్డులోని ఆయన నివాసానికి బిజెపినేతలు వెళ్లారు. ఆయనకు ఆయన కుటుంబానికి అండగానిలుస్తామని హామీ ఇచ్చారు. పోలీసుల వేధింపులకు భయప డాల్సిన అవసరంలేదని తామంతా నీవెంటే ఉంటామని బిజెపినేతలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ ఆర్యవైశ్యనేత సురేష్‌కు అండగాఉంటామన్నారు. న్యాయంజరిగేలా చూస్తామన్నారు. కావలి పట్టణంలోని ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని తెలియచేశారు. కావలి పట్టణంలో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల మోసాలు బాగా పెరిగిపోయాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రైవేటు సంస్థల్లో ఆర్థికలావాదేవీలపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధానకార్యదర్శి మందా కిరణ్‌కుమార్, ప్రముఖ వస్త్రవ్యాపారి సీనియర్‌నేత అమరా వెంకటసుబ్బారావు, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళికృష్ణ, ఓబీసీ పట్టణ ఉపాధ్యక్షులు వల్లె తిరుపతయ్య, యువమోర్చ పట్టణ ప్రధానకార్యదర్శి దేవండ్లరాకేష్, నెల్లూరు సుభాష్, పాదర్తి సుబ్బారావు, మట్టా మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## కదిరినేనిపల్లిలో సీజనల్ వ్యాధుల విజృంభణ

**మర్రిపాడు, నవంబర్28ప్రభాతవార్త:** మండలంలోని చిన్నమాచనూరు పంచాయతీలోని కదిరినేనిపల్లెలో సీజనల్ వ్యాధులు విజృంభించి చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఇంట్లో ఒకరి తర్వాత మరొకరు విషజ్వరాల బారిన పడి అల్లాడుతున్నారు. ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడంతో నీరసించి ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. జలుబు, దగ్గు , జ్వరం, ఒళ్ళు నొప్పులు వంటి లక్షణాలతో ఎక్కువమంది బాధపడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో పారిశుధ్య లోపం వలన సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి . నీరు నిల్వ ఉండి విపరీతంగా దోమలు ఉత్పత్తి కావడంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. వైద్య సిబ్బంది గ్రామంవైపు కన్నెత్తి చూడలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు గ్రామంలో పారిశుధ్యం లోపించినా పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా పారిశుధ్య లోపం వలనే విషజ్వరాల బారిన పడ్డామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించి గ్రామంలోని రహదారుల వెంట నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ చల్లి పాకింగ్ చేసి గ్రామస్తులను జ్వరాల బారి నుండి కాపాడాలని కోరారు.

## 30న సామజిక పెన్షన్స్ పంపిణి

**బిట్రగుంట, నవంబర్ 28, ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని ఎన్టీఆర్ భరోసా సామజిక పెన్షన్స్ పంపిణి ఈనెల 30వ తేదీన పంపిణి చేయనున్నట్లు ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం తెలిపారు.ఆయా సచివాలయాల లోని లబ్ధిదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలనీ ఆయన పంచాయతీ,సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు.ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 1వ తేది సెలవుదినం వస్తే ముందు రోజే పెన్షన్స్ అందజేయడం తెలిసిందే..

## కాకాణి కాశీ మజిలీ కథలు చెప్పకు



**నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం :** మంత్రి పొంగూరు నారాయణ మీద విమర్శలు చేస్తే.. ఆకాశం మీద ఉమ్మేసినట్టే అని టీడీపీ నగర అధ్యక్షురాలు రేవతి, విజయమ్మలు అన్నారు. మంత్రి నారాయణ మీద విమర్శలు చేస్తే స్థాయి కోర్టు దొంగ కాకాణికి లేదన్నారు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్రంలో వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి కాకాణి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కథలు అల్లడంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి సిద్ధహస్తులయ్యారని, అందులో భాగంగానే సాకేష్‌పై టీడీపీ నేతలు దాడి చేశారని కట్టు కథలు చెబుతున్నారని మండిపడ్డారు. బంధువులు మధ్య జరిగిన గొడవ పార్టీలకు అంటకట్టడం దారుణం అన్నారు. వైసీపీ నేతలు మీద దాడులు చేయించాల్సిన అవసరం తనకు లేదని, ఆ సంస్కారం వైసీపీ నేతలకే ఉందంటూ రేవతి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అక్రమ కేసులు పెట్టడం దాడులు చేయించడం వైసీపీ సంస్కృతి అంటూ మండిపడ్డారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో బిజీగా ఉన్న మంత్రి నారాయణపై కాకాణి గోవర్ధన్‌రెడ్డి చౌకబారు విమర్శలు చేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. మంత్రి నారాయణ మనస్తత్వం తెలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి విమర్శలు చేసేటప్పుడు ముందు వెనక ఆలోచించాలంటూ హితవు పలికారు. కార్యకర్తల సంక్షేమం కోసం వాళ్ళింట్లో జరిగే శుభ అశుభ కార్యాలకు మంత్రి నారాయణ తన సొంత నిధులను వెచ్చిస్తున్నారని, అలాంటి గొప్ప మనసు ఎవరికైనా ఉంటుందా అని వారు ప్రశ్నించారు. మంత్రి పొంగూరు నారాయణపై అవాకులు చవాకులు తెలిస్తే.. చూస్తూ ఊరుకోమని తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతోచదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి



**కావలిరూరల్, నవంబర్28 ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతోచదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని కావలిమండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలియచేశారు. కావలి ముసునూరులోని ఎంపిపి ఎస్టీ పాఠశాల తనిఖీల్లో భాగంగా గురువారం కావలి మండల విద్యాశాఖ అధికారి బండిగోవిందయ్య సందర్శించి స్కూల్‌లోగల పిల్లల సామర్థ్యంను, ఉపాధ్యాయుల యొక్క బోధనావిధానమును పరిశీలించడం జరిగింది. అనంతరం స్కూల్ రికార్డును మరియు లాంగ్ అబ్సెంటీస్‌ను గుర్తించి ఉపాధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్న భోజనపథకాన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థులు పరిశుభ్రంగా ఎలా ఉండాలి, పరిశుభ్రమైన దుస్తులు ధరించాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాపెద్దమ్మ, మామలకు న్యాయం చేయండి



**బుచ్చి నవంబర్ 28 ప్రభాతవార్త :** వృద్ధురాలైన మాపెద్దమ్మను, మతిస్థిమితం లేని మా మామకు న్యా యం చేయాలంటు తుమ్మల సురేం ద్ర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పంచేడు గ్రామంలో ఏర్పా టు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతు మా పెద్దమ్మ సత్యమ, మామ సాయిబాబా వృద్ధులు అని ఆయన తెలిపారు. వారు గతంలో కొడవలూరు మండలంలో గుండలమ్మపాళెంలో ఉండేవారని ఆయన చెప్పారు. అయితే నా మా పెద్దమ్మ,మాపెద్దనాన రఘురామిరెడ్డి ,వైజయంతమ్మ పంచేడు గ్రామాంలో ఉంటు మామ సాయిబాబాను నమ్మించి గుండలమ్మపాళెంలో పొలం అమ్మించి పంచేడుకు తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. పొలం అమ్మిన డబ్బుతో పంచేడులో 2.50 ఏకరాలు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. వారి కూతరు పెళ్ళికి 2 ఏకరాల వాడుకున్నారని ఆయన వాపోయారు. మిగిలిన 50 సెంట్లు భూమిని కూడా అమ్మేశాడని ఆయన తెలిపారు.మామసాయిబాబాకు రాసిచ్చిన 84 సెంట్లు భూమి కూడా మీది కాదు అంటు మాట మార్చి వేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈవిషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోలీసులు వాళ్లకే సపోర్టు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మేము ఏ పార్టీకి చెందిన వారం కాదు.మాకు రాజకీయాలతో పనిలేదు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి గ్రామంలో విచారించి న్యాయం చేయాలని సురేంద్రరెడ్డి అభ్యర్ధించారు.

## శ్రీ వెంగమాంబ అమ్మవారికి ఘనంగా పల్లకి సేవ



**దుత్తలూరు, నవంబర్ 28 , ప్రభాతవార్త :** భక్తుల కొంగు భంగారం నర్రవాడ శ్రీ వెంగమాంబ అమ్మవారికి గురువారం అంగరంగ వైభవంగా పల్ల కిసేవను నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ,కార్య నిర్వహణాధికారి ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం నుండి వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు.చందన అలంకారము,కుంకుమార్చనతో విశేషపూజలు చేశారు. అనంతరం అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించి మహా నైవేద్యము సమర్పించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలి : ఏవో శ్రీలక్ష్మి




**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్య క్రమం మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏ డి ఏ డి.సుజాత పాల్గొని మాట్లాడు తూ రైతులకు వరిలో నారుమడిలో తీసుకోవలసిన సాగు యొక్క మెలకువలు సలహాలు ఇచ్చారు. రైతులందరూ ఖచ్చితంగా దుక్కిలో పోటాష్ ఫర్టిలైజర్ వాడకము అలవర్చుకోవాలని తద్వారా మొక్కకు వ్యాధులను తట్టుకునే శక్తి వస్తుందన్నారు. రైతన్నలు వేప నూనె వరిలో పిచికారి చేసుకోవడం వల్ల తొలి దశలో గుడ్డు ద్వారా చిన్న లార్వాదశలో వచ్చేటటువంటి తెగులు నుంచి పంటను కాపాడుకోవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ నారుమడి వేసే సమయంలో మండల వ్యవసాయ సలహాలు వి ఏ ఏ ద్వారా తెలుసుకొని వరిలో వేసే ఎరువులతో పాటు మందులు వాడడం వలన అధిక దిగుబడులు రావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి వెంకట్రావు, వి ఏ ఏ జి కవిత, మహేష్ స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'సాగరం'లో సాధారణ మండల సర్వసభ్య సమావేశం



**అనంతసాగరం, నవంబర్28ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూ ర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని సచివా లయాల్లో సిబ్బంది కొరత ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్క రిస్తామన్నారు. పలు గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈకార్యక్రమంలో అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు తప్పనిసరి



**కోవూరు, నవంబం28 ప్రభాతవార్త :** ప్రస్తుతం మండలంలో రబీ నాట్లు జరుగుతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ-పంట నమోదు కార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి అన్నారు. కోవూరులోని నాట్లు వేసిన పలు పొలాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుసేవా కేంద్రం పరిధిలోని రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ శాఖల దగ్గర తమ యొక్క పంట రకము, నాట్లు వేసిన తేది, పూర్తి వివరాలతో పాటు సర్వే నెంబర్, పాస్ బుక్‌తో ఈ-పంటలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ -పంట నమోదు చేసుకోవడం వలన రైతులకు పంటల బీమా, ధాన్యం కొనుగోళ్లు, సున్నా వడ్డీ, పంట నష్ట పరిహారం వంటి ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మెహర్నిసా, చైతన్య, రైతులు ఉన్నారు.

## మతిభ్రమించిన యువతిని అక్కునచేర్చుకున్న మనోబంధు ఫౌండేషన్



**కావలిరూరల్, నవంబర్28 ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా మతిభ్రమించి కావలిరోడ్లపై తిరుగుతున్న ఒక యువతిని కడపకు చెందిన మనోబంధు ఫౌండేషన్‌వారు అక్కునచేర్చుకుని వారి ఆసుపత్రిలో చికిత్సను ప్రారంభించడం జరిగిందని కావలి రెడ్‌క్రాస్‌ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్ తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత కొద్దిరోజులుగా ఎక్కడినుండో కావలికి వచ్చిన సుమారు 20 సంవత్సరాలు కలిగిన యువతి కావలి ఆర్టీసి బస్టాండ్ మరియు ట్రంకురోడ్డుపై సంచరిస్తుంటే ఆర్టీసి సిబ్బంది మరియు అరుంధతీయపాలెం వాసులు ఆమెకు ఆహారం, దుస్తులు సమకూర్చేవారి తెలియచేశారు. ఇటీవలకాలెంలో ఆమె ప్రజలు, ప్రయాణీకులపై దాడులు చేస్తుండడంతో ఈ విషయాన్ని కడపకుచెందిన మనోబంధు ఫౌండేషన్ నిర్వాహకులు శివారెడ్డికి సమాచారం అందించడం జరిగిందన్నారు. శివారెడ్డి తమ రెస్క్యూ అంబులెన్స్‌ను కావలికి పంపించగా పిచ్చివారు, మతిభ్రమించి రోడ్లపై తిరిగేవారికి సేవలనందించే సామాజిక కార్యకర్త దావులూరి క్రాంతికుమార్ సహకారంతో బుధవారం రాత్రి కడపకు తరలించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఆ యువతి క్రాంతికుమార్‌ను అరుంధతీయపాలెం యువకులను స్వల్పంగా గాయపర్చడం జరిగిందన్నారు. ఆమెను కడపకు చెందిన మనోబంధు ఫౌండేషన్‌వారు వారి ఆశ్రమంలో చేర్చుకుని చికిత్స ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మనోబంధు ఫౌండేషన్ శివారెడ్డికి, తనకు ధన్యవాదాలు తెలియచేశారన్నారు. కడపకు వెళ్లి ఆ యువతిని మనోబంధు ఫౌండేషన్‌కు చేర్చిన దావులూరి క్రాంతికుమార్‌ను, రెస్క్యూ అంబులెన్స్ డ్రైవర్ సురేష్‌ను అభినందించడం జరిగిందన్నారు. శివారెడ్డి మాట్లాడారు. రోడ్లపై సంచరించే మతిభ్రమించినవారి సమాచారం తమకు తెలియపరిస్తే వారికి తగు చికిత్స అందించి వారు కోలుకున్నతరువాత వారి కుటుంబాలవద్దకు చేర్చుతామని తెలియచేశారు.

## భూసేకరణ రైతులతో సమావేశం



**వింజమూరు, నవంబర్28ప్రభాతవార్త:** వింజమూరు తహసిల్దార్‌కార్యాలయంలో కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ జాతీయ రహదారి 167బిజి విస్తరణకు సంబంధించిన భూములు కోల్పోయే రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచనల మేరకు వారి భూమి రికార్డుల నకలును అందజేస్తే ప్రభుత్వం నిర్దేశించిన నష్టపరిహారాన్ని అందిస్తారన్నారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం మార్కెట్ విలువ ప్రకారం భూసేకరణలో పరిహారం అందించాలని కోరారు. రైతుల వివరాలను కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. ఈసందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ప్రస్తుత రిజిస్ట్రేషన్ ధరల ప్రకారం పరిహారం అందజేస్తామని , రైతుల వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. రోడ్డు విస్తరణలో 62మంది రైతులకు సంబంధించి 2.62ఎకరాలు భూసేకరణ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ హమీద్ ,రైతులు పాల్గొన్నారు.

## సురేష్‌ను పరామర్శించిన ఆర్యవైశ్యసంఘం జిల్లానేతలు



**కావలి, నవంబర్28 ప్రభాతవార్త :** కావలిపట్టణంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కావలి ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టిడిపినేత నటుకుల సురేష్‌ను గురువారం ఆర్యవైశ్యసంఘం జిల్లానేతలు పరామర్శిం చారు. కావలిలోని ఆయన నివాసానికి వెళ్లి జరిగిన విషయాలను అడిగి తెలుసుకు న్నారు. జిల్లా ఆర్యవైశ్యసంఘం నీవెంట ఉంటుందని భయపడాల్సిన పనిలేదని వారు ఆయనకు హామీఇచ్చారు. సురేష్ కుటుంబసభ్యులకు ధైర్యంచెప్పారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యసంఘం నెల్లూరు అర్బన్ ప్రెసిడెంట్ కొండాప్రవీణ్‌శంకర్, ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గసభ్యులు భవనాసి సురేష్, జిల్లా ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షులు రాజా హజరత్‌బాబు, పొడమాల రమేష్‌లు మాట్లాడారు. తాము కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని కలిశామన్నారు. నటుకుల సురేష్ విషయంలో ఎమ్మెల్యేకూడా చాలా బాధపడుతున్నారన్నారు. ఆయనకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతానని ఎమ్మెల్యే దగుమాటి హామీఇచ్చారన్నారు. ఆర్యవైశ్యసంఘం జిల్లానేతలుగా తమవంతు సహకారం ఉంటుందన్నారు. పోలీసులకు భయపడాల్సిన అవసరంలేదని వారు ఆయనకు భరోసాఇచ్చారు. వారివెంట కావలి టిడిపినేతలు గాదంశెట్టి వేణుగోపాల్, పెసల పవన్, ఒరుగంటి రామకృష్ణ, గుర్రం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యసంఘం నేత సురేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, నవంబర్28 ప్రభాతవార్త :** కావలి ఆర్యవై శ్యసంఘం పట్టణ ఉపాధ్యక్షులు, టిడిపినేత నటుకుల సురేష్ ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన విషయం తెలుసు కుని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృ ష్ణారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శి ంచారు. ఆయన ఆత్మహత్యాయత్నానికి దారితీ సిన పరిస్థితులను అడిగితెలుసు కున్నా రు. పోలీసులు వేధించిన వైనాన్ని ఎమ్మెల్యేదృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు తాను ఎల్లవేళలా అండగా ఉన్నానని తెలిపారు. అలాంటపుడు ఇబ్బందికలిగితే తన దగ్గరకు రావాలేతప్ప ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడితే కుటుంబంరోడ్డున పడుతుంది కదా.. అని తెలిపారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. తాను అండగా ఉంటానన్నారు. నీకు న్యాయంజరిగేలా చర్యలు చేపడతామన్నారు. కుటుంబసభ్యులకు ధైర్యంతోపాటు భరోసా ఇచ్చారు. ఎక్కువసేపు ఎమ్మెల్యే నటుకుల సురేష్ నివాసంలో ఉన్నారు. ఈ విషయం తెలియగానే వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ని నీ దగ్గరకు పంపానన్నారు. ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్యనేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగుమాటిరాకతో బాధితుడు నటుకుల సురేష్ కుటుంబం ఊరటచెందింది. వారిలో ఆయన మానసిక ధైర్యాన్ని కల్పించారు.

## పార్లపల్లిలో నేత్రదానం



**విడవలూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** మండలం పార్లపల్లి గ్రామంనికి చెందిన రావుల సంపూర్ణమ్మ (85) గురువారం అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులు రావుల వీరాస్వామి గౌడ్ మనసేవా సంస్థ దేవళ్ల శ్రీనివాసులురెడ్డి సహకారంతో ఆమె నేత్రాలను నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్ కి దానం చేశారు. మృతురాలు నేత్రాలను ఐ టెక్నీషియన్ వేణు సేకరించినారు.

### ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్న

## సిఎం చంద్రబాబునాయుడు :ఎమ్మెల్యే



**కావలి, నవంబర్28 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు. గురువారం కావలి మునునూరులోని ఎమ్మెల్యే టిడిపి కార్యాలయంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణిచేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో వివిధ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన పదిహేను మందికి సబంధించి 26,89,866రూపాయల చెక్కును ఎమ్మెల్యే దగుమాటి లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికి పెద్దదిక్కుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలబడుతున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో ఇప్పటివరకు 87మందికి 74,60,477 రూపాయల చెక్కులను అందచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలిపట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, బోగోలుమండల టిడిపి అద్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, టిడిపినేతలు కండ్లగుంట మధుబాబు నాయుడు, బండి అమర్‌రెడ్డి, తిరివీధి ప్రసాద్,దేవరకొండ శ్రీను,జనిగర్ల మనోహర్ , దావులూరి దేవకుమార్, భీమవరపు బాలాజీ, ఆది యాదవ్, పాల్గొన్నారు.

## సామాజిక రుగ్మతలపై పోరాటాలుచేసి అందరికి

### ఆదర్శంగా నిలిచిన "పూలే" : విద్యుత్‌శాఖ ఎస్ఇ విజయన్



**కావలి, నవంబర్28 ప్రభాతవార్త** అణచివేత, అంటరానితనం, సామాజిక రుగ్మతలపై పోరాటాలుచేసి మహాత్మాజ్యోతిరావుపూలే అందరికి ఆదర్శంగా నిలిచారని శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.వి జయన్ తెలిపారు. కావలి విద్యుత్‌శాఖ డివిజన్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిత్రప టానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అణగారిన వర్గాలపట్ల ఆయనచూపిన ప్రేమాబిమానాలు సమాజంలో గౌరవప్రదమైన స్థితికి చేర్చేందుకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. కుల ఆధిపత్యం తీవ్రంగా ఉన్నకాలంలో ఆయన ధైర్యంగా ప్రతిఘటించి సమాజంలో ప్రతిఒక్కరికి స్వేచ్ఛ, సమానత్వం, ఐకమత్యం అందించాలనే సంకల్పంతో పనిచేశారన్నారు. ఆడబిడ్డలకు చదువు ఎంతో ముఖ్యమని నమ్మి వారి విద్యాభివృద్ధికోసం జ్యోతిరావుపూలే తన సతీమణి సావిత్రిబాయిపూలేతో కలిసి 1848లో పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారన్నారు. మహిళల విద్యాభివృద్ధికోసం పూలే దంపతులు చేసిన త్యాగం, కృషి చరిత్రలో మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెయస్.బెనర్జీ, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్స్ శ్రీనివాసరెడ్డి, వసంతరావు, వెంకటస్వామి, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంలో మంచి ఎక్కడ..? అంతా మోసం

### - మహాత్మాజ్యోతిబాపూలే వర్ధంతి సభలో వైసీపీ నేతలు




**కందుకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త** సామాజిక ఉద్యమ ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సభ కందుకూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణబలిజ కార్పొరేషన్ మాజీ డైరక్టర్, బీసీ నాయకులు పాశం కొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబాపూలే మొదలుపెట్టిన సామాజిక న్యాయం మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని స్థాయి పదవుల్లో అమలు చేసి చూపించారని అన్నారు. ముఖ్య వక్తలుగా హాజరైన బీసీ ఉద్యమ నాయకులు, ఉపాసక గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే జీవితమంతా బడుగు, బలహీన వర్గాల కోసం, మహిళల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు అని కొనియాడారు. తన భార్యకు విద్య నేర్పించి మొట్టమొదటి భారతదేశ మహిళా ఉపాధ్యాయురాలిగా తయారు చేసి నిమ్నవర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన వమాత్మా జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే అని వారందించిన సామాజిక న్యాయమే జగనన్న ప్రభుత్వంలో అమలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ముప్పవరపు కిషోర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గణేశం గంగిరెడ్డి, బిల్లా రమణయ్య, తలపనేని గోపి, గొర్రెపాటి శ్రీనివాసులు, ఉచ్చులూరి రవీంద్ర, సూరపోగు సహజానందం, తలారి ప్రసన్న కుమారి, షేక్ కరీమునిసా, దేవరకొండ ఆదిలక్ష్మీ, కూరపాటి వెంకటరామిరెడ్డి, నక్కా విజయ్ కుమార్, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గల్లా వెంకటేశ్వర్లు, ఆలూరి సుందరరావు, వాకా శ్రీనివాసరెడ్డి, జంగిలి ఇశ్రాయేలు, చనమాల కోటేశ్వరరావు, ద్రోణాదుల మణిబాబు, కరేటి సుబ్బారావు, షేక్ బికారి, పెద్ద కత్తుల బ్రహ్మయ్య, షేక్ అబ్దుల్ కలాం, బోగిశెట్టి దత్తాత్రేయ, మస్తాన్, మతకాని లక్ష్మీ నారాయణ, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## సండే మార్కెట్ క్యాలెండర్స్ పుస్తకావిష్కరణ సభ




**నెల్లూరు,నవంబరు28 ప్రభాతవార్త-విద్య** 2010-2024 వరకు సండేమార్కెట్ కమిటీ ప్రచురించిన అన్నీ క్యాలెండర్స్‌లోని విజ్ఞానాన్ని సంకలన రూపంలో ఏర్పాటుచేసి విజ్ఞాన వీచికలు సండేమార్కెట్ క్యాలెండర్స్ పుస్తకావిష్కరణ సభను గురువారం నగరంలోని స్థానిక సండేమార్కెట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విజ్ఞాన వీచికలు అనే గ్రంధం కరదీపికగా అందరికి ఉపయోగపడుతుందన్నారు. ప్రజలందరికి ఇది ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. రచయిత ఈతకోట సుబ్బారావు మాట్లాడుతు విజ్ఞాన వీచికలు అన్న గ్రందం చిరిత్ర, సంస్కృతి, ఉద్యమాలు, ఆవేశం, ఆక్రందన, అధ్యయనం, తదితర రంగాలపై పూర్తి సమాచారాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాషోద్యమ సమితి నాయకులు చెలంచర్ల బాస్కర్‌రెడ్డి, ప్రగతి శీల ప్రజా వేదిక నాయకులు ఎస్‌చంద్రన్, ఎండి.హఫీజుద్దీన్, సభ్యులు శరవణన్, మరుగేష్, ముత్తు, నాగేంద్ర, సతీష్,రతీష్, నాగుస్వామి, హరి తదితరులు పాల్గొన్నారు

## అటవీ ప్రాంతంలో ఉన్న మైకా మైన్‌లు పరిశీలన



**సైదాపురం, నవంబర్ 28, ప్రభాతవార్త** మండలంలోని అటవీ ప్రాంతంలో మైనింగ్ నిర్వహించేందుకు అనుమతులు మంజూరైన మైకా మైన్‌లను జిల్లా అటవీశాఖ అధికారి కే.మహబూబ్ భాషా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదాపురం అటవీ ప్రాంతం పరిధిలో మైనింగ్ కోసం దరఖాస్తు చేసుకుని మంజూరైన కృష్ణమైనింగ్ కంపెనీని, అదే విధంగా ఊటుకూరు ఫారెస్టు పరిధిలో అమృతేష్ మైన్‌లను తనిఖీ చేసి వాటి స్థితిగతులను పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం పాలూరు రాజుపాలెం గ్రామంలో రైతు కొండేటి ఆంజనేయులుకు సంబంధించిన పట్టా ల్యాండ్‌లో ఉన్న 14 శ్రీగంధం చెట్లను అమ్మకానికి అనుమతులు కోరగా మం జూరు చేసేందుకు వాటిని పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన వెంట నెల్లూరు అటవీశాఖ రేంజర్ మాల్యాద్రి, బీట్ ఆఫీసర్ రవిశంకర్, మైనింగ్ కంపెనీ యజమాన్యాలు ఉన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన దినేష్‌రెడ్డి



**కోవూరు, నవంబం28 ప్రభాతవార్త** :విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దెన రామ్మోహన్‌రావును గురువారం వారి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఆయనను శాలువా బొకేతో సత్కరించి పలు విష యాలు విషయాలను చర్చించారు.

## ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలేంటి



**నెల్లూరు రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆక్వా కల్చర్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. ముఖ్యంగా నెల్లూరులో ఎలాంటి కృషి చేస్తున్నారో వివరించాలన్నారు. ప్రతిపాదిత, లేదా నిర్మాణంలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్ల సంఖ్య, వివరాలు, ప్రభుత్వం అందిం చిన నిధుల వివరాలు ఆరా తీశారు. ఆక్వాకల్చర్ ఉత్పత్తులకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల వివరాలు తెలియజేయాలని కోరారు. అలాగే ఇందుకోసం ప్రభుత్వం ఏదైనా ప్రచార కార్యక్రమాలు, ప్రచారాలను నిర్వహించిందా అని ఆరా తీశారు. ఎంపీ ప్రశ్నలకు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయ మం త్రి రవనీత్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్లోని ఏలూ రు, నెల్లూరు జిల్లాలతో సహా దేశవ్యాప్తంగా ఆక్వాకల్చర్ ఉత్పత్తుల ప్రాసెసింగ్‌ను పెంచడానికి, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన అమలు చేస్తున్నామన్నారు. కోల్డ్ చైన్ కాంపోనెంట్ స్కీమ్ కింద, అర్హత ఉన్న ప్రాజెక్ట్ వ్యయంలో 35 గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా అందించబడుతుందని వివరించారు. అలాగే క్లిష్టతరమైన మరియు, ఎస్‌టీ, ఎస్సీలకు, ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌కు, స్వయం సహాయక సంఘాలకు 50శాతం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా అందించబడుతుందని చెప్పారు. అత్యధికంగా 10 కోట్ల వరకు అందించబడుతుందని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ వాల్యూ చైన్ డెవలప్మెంట్ ప్రాజెక్ట కోసం, ఒక్కో ప్రాజెక్టుకు గరిష్టంగా 15 కోట్ల గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ ఉంటుంది, స్వతంత్ర పోస్ట్‌హార్వెస్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట కోసం, ఒక్కో ప్రాజెక్టుకు గరిష్టంగా 10 కోట్ల గ్రాంట్‌ఇన్‌ఎయిడ్ ఉంటుందన్నారు. ఎఫ్‌పీఐల కోసం పిఎంకెఎస్‌వై యొక్క ఏ కాంపోనెంట్ స్కీమ్ కింద రాష్ట్రాల వారీగా నిధులు కేటాయించలేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఈ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1186 మంది లబ్దిదారులకు గ్రాంట్ ఇన్‌ఎయిడ్ కింద రూ.8560.62 కోట్లు అందించినట్లు పేర్కొన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 72 మంది లబ్దిదారులకు రూ. 777.95 కోట్లు గ్రాంట్‌ఇన్‌ఎయిడ్ గా అందించినట్లు చెప్పారు. అలాగే ఏలూరు జిల్లాలో 3 యూనిట్లకు 20 కోట్లు, నెల్లూరులో 8 యూనిట్లకు 69.19 కోట్లు ఆమోదించినట్లు వివరించారు.

## రీసర్వే గ్రామసభల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించండి



**నెల్లూరు అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్త** రీసర్వే గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నెల్లూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రీసర్వేలో రైతుల పేర్లు తప్పుగా నమోదు కావడం, విస్తీర్ణం తేడా రావడం వంటి పలు రీ సర్వే సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీలు, గిరిజన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఆఫ్ లైన్ సర్వే, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు సర్వేయర్ లాగిన్‌లో పెండింగ్ ఉండకూడదన్నారు. చెరువుల ఆక్రమణల వివరాలను సేకరించి ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాటర్ ట్యాక్స్ వసూలు చేయాలన్నారు. ప్రతిరోజూ కూడా రెవెన్యూ డివిజనల్ అధికారులు మండల స్థాయిలో పెండింగ్ అంశాలపై సమీక్ష చేయాలన్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. అన్ని అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. డిఆర్‌వో ఉదయభాస్క ర్‌రావు, నెల్లూరు ఆర్డీవో అనూష, ఆత్మకూరు ఆర్డీవో పావని, తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## మెప్మా అర్బన్ మార్కెట్లను ప్రోత్సహించండి

### -అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 28,ప్రభాతవార్త:** మహిళా సాధికారతే లక్ష్యంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే అర్బన్ మార్కెట్ స్టాళ్లను ప్రజలంతా సందర్శించి వారిని ప్రోత్సహించాలని నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఆకాంక్షించారు.స్థానిక స్టోన్ హౌస్ పేట పప్పుల వీధిలో ఏర్పాటు చేసిన విక్రయ స్టాళ్లను అదనపు కమిషనర్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధికై వినూత్న ఆలోచనలతో తయారు చేస్తున్న వివిధ రకాల గృహ అవసరమైన ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రజలంతా వారి ఆర్థిక అభ్యున్నతికి సహక రించాలని కోరారు,స్టాళ్లలో ప్రతి ఇంటికి అవసరమైన అన్ని ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని అదనపు కమిషనర్ తెలిపారు.

# కొండను తవ్వద్దు ...మా కుటుంబాలను రోడ్డు పాలు చేయొద్దు

### మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దు

### ...దళిత కుటుంబాల ఆవేదన



**వరికుంటపాడు,నవంబర్ 28,ప్రభాతవార్త :** తమకు జీవనాధారంగా ఉన్న కొండ పరిసర ప్రాంతాల్లో తెల్లరాయి కోసం వ్యాపారుస్తులు మైనింగ్ తవ్వకాలు చేపట్టడం తగదు అంటూ వరికుంటపాడు మేజర్ పంచాయతీలోని జంగంరెడ్డిపల్లి ,భాస్కరాపురం గ్రామస్తులు కన్నీటిపర్యంతం అవుతూ గురువారం తమ గ్రామ సమీపంలోని కొండకు వెళ్ళే మార్గంలో పిల్లాపాపలతో కలిసి మహిళలు పెద్దఎత్తున నిరసన దిగారు. మైనింగ్ తవ్వకాలు చేపట్టడం తమ కుటుంబాలను రోడ్డు పాలు చేయవద్దు అంటూ గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే జంగంరెడ్డిపల్లి ,భాస్కరాపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1,వరికుంటపాడు రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 232లో కలిపి 16.92 హెక్టార్లు అనగాసుమారుగా 42 ఎకరాల కొండ పోరంబోకు ,మేత పోరంబోకు భూ మిని కొంత మంది బడానేతలు తమకు మైనింగ్ అనుమతి ఉందంటూ ఆ భూమిలో తవ్వకాలు చేసేందుకు యంత్రాలతో హంగామా చేస్తున్నారని అయితే ఆ ప్రాంతం అంతా కూడా జంగంరెడ్డిపల్లి ,భాస్కరాపురం గ్రామాలకు అతీ సమీపంలో ఉండగా పరిసర ప్రాంతంలోనే ప్రాధమిక పాఠశాల, శివాలయం,చర్చి లు సైతం ఉన్నాయి.ఆ కొండలో తెల్లరాయి నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయని సమాచారంతో ఎక్కడ నుండో కొంత మంది వ్యక్తు_లు వచ్చి అక్కడ తవ్వకాలు చేస్తామంటూ వారం రోజులుగా హడావుడి చేస్తున్నారు.ఈ తరుణంలో గ్రామస్తులు ఆ కొండ ప్రాంతంలో తవ్వకాలు చేయవద్దు అంటూ అధికారుల చుట్టూరా తిరుగుతూ తమ సమస్యను వివరించారు.అయితే గురువారం నాడు మరోమారు ఆ వ్యాపారుస్తులు ఆ కొండ ప్రాంతంలో ఎంత మేర నిక్షేపాలు ఉన్నాయో తెలుసుకునేందుకు మిషన్లతో అక్కడి వస్తున్నారనే సమాచారంతో గ్రామస్తులు అందరూ ఏకమై సంబందిత ప్రాంతానికి వేళ్ళే మార్గంలో టెంటు వేసుకొని చంటి బిడ్డలతో సహా అందరూ తమ ప్రాంతంలో తవ్వకాలు చేయవద్దు అంటూ నిరసనకు దిగారు.అవసరమైతే తమ ప్రాణాలైన అర్పిస్తాం కాని అక్కడ మాత్రం తవ్వకాలు చేయనీయం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడ అంతా నిరుపేద దళిత కుటుంబాలు జీవాలు పెంచుకుంటూ,కూలీ నాలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.తమ పశువులు ఆ కొండ ప్రాంతంలోనే మేతకు వెళ్తున్నాయని ,తమ ఇళ్ళకు అతీ దగ్గరగానే ఈ కొండ ఉందని అక్కడ తవ్వకాలు చేస్తే ఊరు ఊరే నాశనం అవుతుందంటూ గ్రామస్తులు కన్నీరు కారుస్తున్నారు.కాబట్టి ప్రభుత్వం ,ఎమ్మెల్యే,ఉన్నతాధికారులు తమ గోడును పట్టించుకొని ఆ కొండ ప్రాంతంలో మైనింగ్ తవ్వకాలకు అనుమతి ఇవ్వవద్దని గ్రామస్తులు కోరుతున్నారు. సదరు విషయమై తహశీల్దార్ హేమంత్ కుమార్‌ను వివరణ కోరగా ప్రజలు ఆందోళన చేస్తున్న విషయం నాదృష్టికి వచ్చింది.పరిశీలించి ,ప్రజలతో మాట్లాడి ,అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితిని మైనింగ్ అధికారులకు తెలియజేస్తానని తెలిపారు.

## మహిళా సాధికారిత, బాలల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం



**లింగసముద్రం, నవంబర్ 28, ప్రభాతవార్త** మండలంలోని పెద్దపవని గ్రామంలో గురువారం మహిళా సాధికారిత, బాలల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. స్త్రీ, శిశు సంక్షేమ సాధికారిత శాఖ ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్ సూచనల మేరకు ఉలవపాడు సీడీపీఓ టి.అరుణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బేటి బచావో బేటీ పడావో, బాల్య వివాహాలు అరికట్టడం, బ్యాడ్ టచ్ గుడ్ టచ్, చైల్డ్ రైట్స్, సైబర్ క్రైమ్స్ అవగాహన కల్పించడం రక్తహీనత, మెన్స్ట్రువల్ హైజెన్, లాభాలు సూచనలు గురించి తెలియజేశారు. సఖి వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది బాల్యవవాహాల నిరోధకచట్టం 2006, ఫోక్సో యాక్ట్, 2012 గురించి వివరణ సమావేశం నిర్వహించారు. మహిళలకు, పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్‌లైన్ నెంబర్స్ గురించి 1098, 181, 112, 1930, ఉన్న చట్టపరమైన రక్షణలో మరి సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్నేహలత, ఉపాధ్యాయులు సావిత్రి, దుర్గాభవాని, ప్రవీణ, సఖి వన్‌స్టాప్ సెంటర్ నుంచి లీగల్ ఎన్.ప్రశాంతి, సోషల్ కౌన్సిలర్ టి.కమల, కేస్ వర్కర్, జి.సాధన, ఐసీడీఎస్ సీడీపీఓ టి.అరుణ, సూపర్‌వైజర్ రాధాదేవి పాల్గొన్నారు.

## మహిళల పని ప్రదేశాల్లో వేధిస్తే కఠినమైన కేసులు



**నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** మహిళలు పని చేసే చోట ఎవరైనా లైంగిక వేదింపులకు గురి చేస్తే వారిపై కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి జిల్లా ప్రధానన్యాయమూర్తి డాక్టర్ యామిని ఆదేశాలతో గురువారం నెల్లూరు దుర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపులు నివారణ, నిషేధం, పరిష్కార చట్టం(పీఓఎస్‌హెచ్)అక్కడే నర్సింగ్ సిబ్బంది, మహిళా సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కే.వాణి మాట్లాడుతూ 1997 లో సుప్రీంకోర్టు తీర్పుతో ఈ చారిత్రక చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. పని చేసే చోట మహిళల గౌరవానికి భంగం కల్గిస్తూ శారీరక లైంగిక సంబంధం, అసభ్యకరంగా ప్రవర్తించినా మాటలతో చూపులతో చేతులతో ఇబ్బంది పెట్టినా ఈ చట్టం ప్రకారంశిక్షార్హులన్నారు. స్త్రీని గౌరవించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పని చేస్తున్న మహిళల గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సి న బాధ్యత ఆ సంస్థ యాజమాన్యానిదే ప్రధానమన్నారు. ఈ చట్టంపై ప్రతి బాలిక, మహిళల అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళలకు ఏ అవసరమొచ్చినా జిల్లా న్యాయసేవాధికారి సంస్థను సంప్రదించాలని, తాము అండగా ఉంటామన్నారు. అనంతరం లోక్ అదాలత్ ద్వారా పొందగిలిగే ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దా నాయక్, అడ్మినిస్ట్రేటివ్ హెచ్ఓడీ డాక్టర్ కళారాణి, జనధర్, మెడిసిన్ హెచ్ఓడీ డాక్టర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న పరామర్శలు



**కోవూరు, నవంబం28 ప్రభాతవార్త** :కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం మాజీ ఎంపీటీసీ సభ్యులు జి. నాగేశ్వరరావు ఇటీవల మృతిచెందారు.ఈ నేపథ్యంలో మాజీ మంత్రి , వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మృతికి గల కారణాలను కుమారుడు సురేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైసీపీ నాయకులు విష్ణు ఫైప్స్ అధినేత ఎం. ప్రసన్నకుమార్ తండ్రి శంకర్‌రావు ఇటీవల మృతిచెందారు.ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చలపతిరావు, మండల వైసీపీ సేవాదళ్ అధ్యక్షుడు మల్లికార్జునరావు, న్యాయవాది విభాగం అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, నేతలు జానా గౌడ్, అల్లం రాజా, నూతలపాటి శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

### నారా రామ్మూర్తినాయుడుకి నివాళులర్పించిన ఇంటూరి



**కందుకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త** చంద్రగిరి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు కీ.శే నారా రామ్మూర్తి నాయుడు దశదిన కర్మ నారా వారిపల్లెలో గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుతో పాటు పాల్గొని నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి నివా ళులర్పించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.

## దేశంలోనే మొదటిసారిగా లంగ్ లైఫ్ స్క్రీనింగ్ పరీక్షలు అపోలోలో



**నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** దేశంలోనే మొదటిసారిగా ఊపిరితిత్తుల క్యాన్సర్లను ముందుగానే గుర్తించి మరణాలను తగ్గించడమే ధ్యేయంగా అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో లంగ్ లైఫ్ పేరుతో ఊపిరితిత్తుల స్కీనింగ్ పరీక్షలను ప్రారంభించామని అపోలో ఆసుపత్రి డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ తెలిపారు. గురువారం నెల్లూరులోని అపోలో ఆసుపత్రిలో ఊపిరితిత్తుల స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో క్యాన్సర్ సంబంధిత డాక్టర్లతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రాణాంతక ఊపిరితిత్తుల క్యాన్సర్లు కూడా అధికంగా నమోదవు తున్నాయన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా లంగ్ క్యాన్సర్లను నివారించడానికి ఈ స్క్రీనింగ్ పరీక్షలను ప్రవేశపెట్టామన్నారు. 50 ఏళ్లపైబడిన వారితో పాటు దూమపానం చేసే వారికి క్యాన్సర్ వ్యాధులున్న కుటుంబాల్లోని వారికి లంగ్ క్యాన్సర్లు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. లో డోస్ సీటీ స్కాన్ ద్వారా ఎక్కువ మోతాదులో క్యాన్సర్ ఉంటే రేడియేషన్ ఎక్స్పోజర్ ద్వారా చికిత్స అందించి రోగికి పునర్జన్మ ప్రసాదించే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ వ్యాధులను నివారించడంలో అపోలో ఆసుపత్రి అగ్రగామిగా ఉందన్నారు. ముందుగా పరీక్షల ద్వారా క్యాన్సర్లను గుర్తిస్తే పూర్తి స్థాయిలో నయం చేయవచ్చన్నారు. అయితే అనేక మంది తెలియక వ్యాధి ముదిరిన తర్వాత ఆసుత్రికి వస్తున్నారన్నారు. 3 వ దేశ, నాల్గో దశలలో క్యాన్సర్లు గుర్తిస్తే చికిత్స ద్వారా బతికే అవకాశాన్ని కొంత వరకు పెంచవచ్చని అయితే నిర్మూలించలేమన్నారు. తొలి దశలో గుర్తిస్తే పూర్తిగా నియంత్రించేందుకు వీలవుతుందన్నారు. అందువల్ల ప్రజలు అవగాహన పెంచుకుని ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలను అత్యంత తక్కువ ఫీజుతో నెల్లూరులో అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంకాలజీ ఫిజిషియన్ డాక్టర్ హరిత, అంకాలజీ సర్జన్ డాక్టర్ మనోభిరామ్, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్టు డాక్టర్ శ్రావణి, పల్మనాలజిస్టు డాక్టర్ ఉమా మహేష్‌లు మాట్లాడారు.

## పూలే విగ్రహానికి నివాళులర్పించిన బీసీ నేతలు



**నెల్లూరు, నవంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 134వ మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా బీసీ బైపాస్ రోడ్డులోని ఆయన విగ్రహానికి నెల్లూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పలమాల శ్రీహరిరావు, జిల్లా అధ్యక్షులు మాల్యాద్రి, జనరల్ సెక్రటరీ ముంగర శైలజ, మహిళా అధ్యక్షురాలు రాము గౌడ్, ఉపాధ్యక్షురాలు షేక్ సలీం, ఉపాధ్యక్షులు ముఖ్య అతిధి పూలే విగ్రహ సృష్టికర్త దేవరాల సుబ్రహ్మణ్యం పూలే విగ్రహ ప్రతిష్ఠకు కృషి చేసినటువంటి ఆరంభాకం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. శ్రీహరి మాట్లాడుతూ పోగొట్టుకున్న హక్కులు తిరిగి పొందాలంటే పోరాటం తప్పదని ధైర్యంగా చెప్పిన మహాత్ముడు పులి అన్నాడు.

బడుగు, బలహీన వర్గాలకు భరోసానిచ్చి, అన్యాయాన్ని ఎదిరించేలా, అక్రమాలకు ఎదురు తిరిగేలా, ఆత్మగౌరవంతో జీవించేలా మనుషులుగా బ్రతికేలా నేర్పరిచిన బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు బాగుపడే సంఘసంస్కర్త మన జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అంటరానితనం, స్త్రీలకు విద్య అందించాలని ఉద్దేశంతో తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మొదటిగా మహిళలకు పాఠశాలలు స్థాపించడం జరిగిందని ఆయన తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అతను చేస్తున్న కృషిని చూసి ప్రజలే అతని మహాత్మా అని పిలవడం మన రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే అని గురువుగా భావించారని, గులాం గిరి అనే గ్రంధాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి సమన్యాయం సమధర్మం కోసం పోరాడి సమ, సమాజాభివృద్దికి వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ నివాళిలో పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.